
నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
11.
4 డిసెంబర్ 2024
పేజీలు 12

**శ్వేత విప్లవం 2**
కేంద్ర హోం మంత్రి అమిత్ షా శ్వేత విప్లవం 2 ను 2024లో ప్రారంభించారు. పాడి రంగంలో మరింత అభివృద్ధిని తీసుకురావడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.
**ఆయుష్మాన్ భారత్- ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన:** ఈ పథకానికి 2024, అక్టోబర్ 29న ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. 70 సంవత్సరాలు దాటిన వారు ఈ పథకం ద్వారా ఉచిత వైద్యం పొంద వచ్చు. వృద్ధులకు ఆయుష్మాన్ వయ వందన కార్డులు అందజేస్తారు.

## ఎకానమీ

**జీడీపీ**
- ప్రపంచ జీడీపీలో యూఎస్ఏ మొదటి స్థానంలో ఉండగా చైనా 2, జర్మనీ 3, జపాన్ 4, భారత్ 5వ స్థానాల్లో ఉన్నాయి.
- పర్చేజింగ్ పవర్ పారిటీలో ప్రపంచంలో చైనా మొదటి స్థానంలో నిలువగా యూఎస్ 2, భారత్ 3వ స్థానంలో నిలిచాయి.

**బంగారం నిల్వలు**
- అధికారిక గణాంకాల ప్రకారం 2023-24లో భారత్ వద్ద ఉన్న బంగారం నిల్వలు 27.46 మెట్రిక్ టన్నులు పెరిగి 822 మెట్రిక్ టన్నులకు చేరింది.



- 1991లో ఆర్థిక మాంద్యం పరిస్థితుల దృష్ట్యా భారత్ బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ వద్ద తనఖా పెట్టింది. తాజాగా బ్రిటన్ నుంచి భారత్‌కు తరలించిన 100 మెట్రిక్ టన్నులతో కలిపితే దేశీయంగా అధీకృత పసిడి నిల్వలు 408 మెట్రిక్ టన్నులు భారత్‌లో ఉన్నాయి. మరో 100.2 టన్నుల బంగారాన్ని బ్యాంకింగ్ విభాగ ఆస్తులుగా ఉంచారు. విదేశాల్లో 413.79 మెట్రిక్ టన్నులు భారత్ పసిడి నిల్వలు ఉన్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. భారత్‌లో 308 మెట్రిక్ టన్నుల పసిడి నిల్వలను నోట్ల జారీకి దన్నుగా పక్కన పెట్టినట్లు పేర్కొంది.

**విదేశీ కరెన్సీ నిల్వలు**
- 2015-16లో 360 బిలియన్ డాలర్లు, 2020, సెప్టెంబర్ నాటికి 345 బి.డా., 2024 జూలై నాటికి రికార్డు స్థాయిలో 670 బి.డాలర్లకు చేరింది.
- దేశ కేంద్ర బ్యాంకు వద్ద గల ఫారెన్ కరెన్సీ అసెట్, బంగారం నిల్వలు, ఐఎంఎఫ్ ఎస్‌డీఆర్, ఆర్‌టీపీ (రిజర్వ్ ట్రెంచ్ పొజిషన్ ఇన్ ఐఎంఎఫ్)ను కలిపి విదేశీ కరెన్సీ నిల్వలు అంటారు.

**2024, జూలై 1 నాటికి (బిలియన్ అమెరికన్ డాలర్లు)**
ఎ) ఫారెన్ కరెన్సీ అసెట్స్- 588 బి.డా.
బి) గోల్డ్- 59.9 బి.డా.
సి) ఎస్‌డీఆర్- 18.2 బి.డా.
డి) ఆర్‌టీపీ ఇన్ ఐఎంఎఫ్- 4.6 బి.డా.
మొత్తం- 670 బి.డా.

**ఆర్‌బీఐ ద్రవ్యపరపతి**
- ఆర్‌బీఐ 2023, ఫిబ్రవరి నుంచి రెపో రేటు యథాతథంగా 6.5 శాతం వద్ద కొనసాగుతుంది.

**ప్రస్తుతం వివిధ వడ్డీ రేట్లు**
1) బ్యాంక్ రేటు- 6.75 శాతం
2) ఎంఎస్ఎఫ్- 6.75 శాతం
3) రెపో రేట్- 6.50 శాతం
4) సీఆర్ఆర్- 4.50 శాతం
5) ఎస్ఎల్ఆర్- 18 శాతం
6) రివర్స్ రెపో రేటు- 3.35 శాతం

**ప్రపంచ సగటు వృద్ధి రేటు**
- వరల్డ్ బ్యాంక్ నివేదిక ప్రకారం 2024-25లో ప్రపంచ వృద్ధి రేటు 2.6 శాతంగా, 2025-26లో 2.7 శాతం పెరుగుతుందని అంచనా వేసింది. ప్రపంచ వృద్ధి రేటు కొవిడ్-19 కంటే ముందు ప్రపంచ వృద్ధి రేటు 3.1 శాతంగా నమోదయ్యింది.

**రాష్ట్ర పన్నుల వాటా విడుదల**
- దేశ వ్యాప్తంగా 28 రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వాల్సిన పన్నుల వాటా రూ.1,78,173 కోట్లను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇందులో భాగంగా తెలంగాణకు రూ. 3745 కోట్లు అందజేసింది. ఈ పన్నుల వాటాలో అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌కు రూ.31,962 కోట్లు ఉండగా, అత్యల్పంగా గోవాకు రూ.688 కోట్లు ఉన్నాయి.

| 2023-24లో భారత వృద్ధి రేటు అంచనాలు |
|---|
| ఐఎంఎఫ్- 6.3 శాతం |
| ఆర్‌బీఐ- 6.5 శాతం |
| ప్రపంచ బ్యాంక్- 6.3 శాతం |
| మూడీస్- 6.1 శాతం |
| ఏడీబీ- 6.7 శాతం |
| ఎఫ్ అండ్ పీ- 6 శాతం |
| ఇండియా రేటింగ్స్- 6.2 శాతం |
| సీఐఐ- 6.8 శాతం |

**భారత్‌లో స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ)**
- 2020-21లో ప్రస్తుత ధరల వద్ద రూ.198,00,914 కోట్లు, వృద్ధి -1.4 శాతం, స్థిర ధరల వద్ద 135,58,473 కోట్లు, వృద్ధి -5.8 శాతం
- 2021-22లో ప్రస్తుత ధరల వద్ద రూ.235,97,399 కోట్లు, వృద్ధి 19.5 శాతం, స్థిర ధరల వద్ద రూ.150,21,846 కోట్లు, వృద్ధి 9.7 శాతం
- 2022-23లో ప్రస్తుత ధరల వద్ద రూ.269,49,646 కోట్లు, వృద్ధి 13.8 శాతం, స్థిర ధరల వద్ద రూ.160,71,429 కోట్లు, వృద్ధి 7 శాతం
- 2023-24లో రూ.295,35,667 కోట్లు, వృద్ధి 9.7 శాతం, ప్రస్తుత ధరల వద్ద రూ.173,81,722 కోట్లు, వృద్ధి 8.2 శాతం

**భారత్ జీవీఏ/జీడీపీ ప్రస్తుత ధరల ప్రకారం రంగాల వారీగా వాటా**
- 2020-21లో వ్యవసాయ రంగం 20.4 శాతం, పారిశ్రామిక రంగం 26.9 శాతం, సేవా రంగం 52.3 శాతం
- 2021-22లో వ్యవసాయ రంగం 18.9 శాతం, పారిశ్రామిక రంగం 28.8 శాతం, సేవా రంగం 52.2 శాతం
- 2022-23లో వ్యవసాయ రంగం 18.2 శాతం, పారిశ్రామిక రంగం 27.6 శాతం, సేవా రంగం 54.2 శాతం
- 2023-24లో వ్యవసాయ రంగం 17.6 శాతం, పారిశ్రామిక రంగం 27.5 శాతం, సేవా రంగం 54.9 శాతం

**భారత తలసరి ఆదాయం**
- 2020-21లో ప్రస్తుత ధరల వద్ద 1,27,244, వృద్ధిరేటు -3.9 శాతం, స్థిర ధరల వద్ద 86,034, వృద్ధిరేటు -8.9 శాతం
- 2021-22లో ప్రస్తుత ధరల వద్ద 1,50,906, వృద్ధిరేటు 18.6 శాతం, స్థిర ధరల వద్ద 94,054, వృద్ధిరేటు 9.3 శాతం
- 2022-23లో ప్రస్తుత ధరల వద్ద 1,69,496, వృద్ధిరేటు 12.3 శాతం, స్థిర ధరల వద్ద 99,404, వృద్ధిరేటు 5.7 శాతం
- 2023-24లో ప్రస్తుత ధరల వద్ద 1,84,205, వృద్ధిరేటు 8.7 శాతం, స్థిర ధరల వద్ద 1,06,744, వృద్ధిరేటు 7.4 శాతం
- 2023 ఆర్థిక సర్వే ఆధారంగా రాష్ట్రాల ఎన్ఎస్‌డీపీ డేటా ప్రకారం 2021-22లో 1) మహారాష్ట్ర, 2) తమిళనాడు, 3) కర్ణాటక, 4) యూపీ, 5) గుజరాత్

**2022-23లో జీడీపీ ఉపాధి రంగాల**



**వారీ వాటాలు**
- వ్యవసాయం- 45.8 శాతం
- పారిశ్రామికం- 25.2 శాతం
- సేవ- 29.2 శాతం

**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం**
- కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ 2024, మార్చి 27న ఎంజీఎన్ఆర్ఈజీఏ పథకంలో వేతనాలను సవరించింది. నైపుణ్యం లేని కార్మికులకు రోజువారీ రేటు రూ.234 నుంచి రూ.374 వరకు ఉంటుంది.
- రాష్ట్రాలను బట్టి వేతనాల పెంపు ఉంటుంది. దినసరి వేతనాలు 4-10 శాతం పెంచింది. అత్యధికంగా హర్యానాలో దినసరి వేతనం రూ.374గా ఉంది. అత్యల్పంగా అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్‌లో దినసరి వేతనం రూ.234 అందుకుంటున్నారు. తెలంగాణలో రూ.300. పెంచిన వేతనాలు ఏప్రిల్ నుంచి అమల్లోకి వస్తాయి.

**కేంద్ర బడ్జెట్- 2024-25**
- 2024, జూలై 23న కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశ పెట్టారు. ఈ బడ్జెట్‌లో 4 పిల్లర్లకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. అవి.. 1) పేదలు, 2) మహిళలు, 3) యువత, 4) అన్నదాతలు

**బడ్జెట్ స్వరూపం (రూ.కోట్లలో)**
1) రెవెన్యూ వసూళ్లు- రూ.31,29,200 కోట్లు
2) మూలధన వసూళ్లు- రూ.16,91,312 కోట్లు
3) మొత్తం వసూళ్లు- రూ.48,20,512 కోట్లు
4) మొత్తం వ్యయాలు- రూ.48,20,512 కోట్లు
5) రెవెన్యూ లోటు- రూ.5,80,201 కోట్లు
6) ద్రవ్య లోటు- రూ.16,13,312 కోట్లు
7) ప్రాథమిక లోటు- రూ.4,50,372 కోట్లు
- రెవెన్యూ లోటు శాతం- 1.8
- ద్రవ్య లోటు శాతం- 4.9
- ప్రాథమిక శాతం- 1.4 శాతం




**రాబడులు**
1) రుణాలు- రూ.16,13,312 కోట్లు
2) ఆదాయ పన్ను- రూ.11,87,000 కోట్లు
3) జీఎస్‌టీ- రూ.10,61,899 కోట్లు
4) కార్పొరేషన్ పన్ను- రూ.10,20,000 కోట్లు

**వ్యయాలు**
1) సెంట్రల్ సెక్టార్ స్కీమ్స్- రూ.15,16,176 కోట్లు
2) వడ్డీ చెల్లింపులు- రూ.11,62,940 కోట్లు
3) రక్షణ రంగం- రూ.6,21,000 కోట్లు

**ముఖ్యమైన పథకాలకు కేటాయింపులు**
1) ఎంజీఎన్ఆర్ఈజీఏ- రూ.86,000 కోట్లు
2) జాతీయ, సాంఘిక సహకార కార్యక్రమం- రూ.9652 కోట్లు
3) షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అంబ్రెల్లా కార్యక్రమం- రూ.4295 కోట్లు
4) షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి అంబ్రెల్లా కార్యక్రమం- రూ.610 కోట్లు
5) ఇతర అణగారిన వర్గాల అభివృద్ధి అంబ్రెల్లా కార్యక్రమం- రూ.2194 కోట్లు
6) ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజన- రూ.10,787 కోట్లు
7) ప్రధాన మంత్రి గ్రామసడక్ యోజన- రూ.19,000 కోట్లు
8) ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ)- రూ.54,500 కోట్లు
9) ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పట్టణం)- రూ.30,171 కోట్లు
10) జాతీయ జీవనోపాధి మిషన్- అజీవిక- రూ.14,129 కోట్లు
11) జాతీయ ఆరోగ్య మిషన్- రూ.36,785 కోట్లు
12) జాతీయ విద్యా మిషన్- రూ.38,953 కోట్లు
13) స్వచ్ఛ భారత్ మిషన్-పట్టణ- రూ.5000 కోట్లు
14) స్వచ్ఛ భారత్ మిషన్-గ్రామీణ- రూ.7192 కోట్లు
15) ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి- రూ.60,000 కోట్లు

## తెలంగాణ బడ్జెట్

- రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క 2024, జూలై 25న 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్‌ను రూ.2,91,059 కోట్ల అంచనా వ్యయంతో ప్రవేశ పెట్టారు.

**ముఖ్యాంశాలు**
ఎ) రెవెన్యూ రాబడులు- రూ.2,21,242 కోట్లు
బి) మూలధన రాబడులు- రూ.69,572 కోట్లు
సి) రెవెన్యూ వ్యయం- రూ.2,20,944 కోట్లు
డి) మూలధన వ్యయం- రూ.33,486 కోట్లు
ఇ) రెవెన్యూ మిగులు- రూ.297 కోట్లు
ఎఫ్) ద్రవ్య లోటు- రూ.49,255 కోట్లు
మొత్తం బడ్జెట్- రూ.2,91,059 కోట్లు

**ముఖ్య పథకాలకు కేటాయింపులు**
1) రైతు రుణమాఫీ- రూ.26,000 కోట్లు
2) రైతు భరోసా- రూ.15,075 కోట్లు
3) వ్యవసాయ కూలీలకు రైతు భరోసా- రూ.1200 కోట్లు
4) పంటలకు బోనస్- రూ.1800 కోట్లు
5) రైతు బీమా- రూ.1589 కోట్లు
6) పంటల బీమా- రూ.1300 కోట్లు
7) చేయూత (పింఛన్లు)- రూ.14,861 కోట్లు
8) విద్యుత్ సబ్సిడీ- రూ.11,500 కోట్లు
9) సాగునీటి ప్రాజెక్టులు- రూ.10,829 కోట్లు
10) ఇందిరమ్మ ఇళ్లు- రూ.7740 కోట్లు

**అభయహస్తం**
- దీనిలో ఆరు పథకాలు ఉన్నాయి.

1) **మహాలక్ష్మి- దీనిలో ఉప పథకాలు ఉన్నాయి.**

ఎ. **ఆర్థిక సహాయం:** మహిళలకు నేరుగా రూ. 2500 సహాయం. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా లబ్ధిదారుల ఖాతాలోకి చేరుతుంది (ఈ పథకం ఇంకా అమల్లోకి రాలేదు).

బి. **రూ.500 కే గ్యాస్ సిలిండర్:** 2024, ఫిబ్రవరి 27న ప్రారంభం. జూన్ 30 నాటికి రూ.500 సబ్సిడీతో పంపిణీ చేసిన ఎల్పీజీ సిలిండర్ల సంఖ్య 54.75 లక్షలు. ఈ పథకానికి వార్షిక బడ్జెట్‌గా రూ.707 కోట్లు కేటాయించారు.

సి. **ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం:** దీన్ని 2023, డిసెంబర్ 9న హైదరాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం లిబర్టీ క్రాస్‌రోడ్స్‌లో ప్రారంభించారు. 2024, జూన్ 30 నాటికి మొత్తం 62.13 కోట్ల మంది మహిళా ప్రయాణికులు మహాలక్ష్మి పథకం ద్వారా రవాణా చార్జీల కోసం రూ.2142.83 కోట్లు ఆదా చేశారు.

2) **గృహజ్యోతి**
- ఈ పథకం 2024, ఫిబ్రవరి 27న ప్రారంభించగా మార్చి 1 నుంచి అమల్లోకి వచ్చింది. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం ఉన్న వారికి, కేవలం గృహ అవసరాలకు మాత్రమే వర్తిస్తుంది. జూన్ 30 నాటికి 137.43 లక్షల జీరో బిల్లులకు 487.93 కోట్ల సబ్సిడీని అందించారు.

3) **రైతు భరోసా**
- రైతులు, కౌలు రైతులకు రూ.15,000 పెట్టుబడి సాయం అందిస్తారు. అదేవిధంగా రైతు కూలీలకు ఏడాదికి రూ.12,000 అందిస్తారు. వరి పండించే రైతులకు (సన్న వడ్లకు) క్వింటాల్‌కు రూ.500 బోనస్.

4) **చేయూత**
- ఈ పథకంలో వితంతువులు, ఒంటరి మహిళలు, వృద్ధుల, బీడీ కార్మికులు, కల్లు గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్, హెచ్ఐవీ బాధితులకు రూ.4000 పెన్షన్ అందిస్తారు. వికలాంగులకు రూ.6000 అందిస్తారు.
- రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఆరోగ్య బీమాను రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచారు.
- ఆటో, క్యాబ్ డ్రైవర్లు, ఫుడ్ డెలివరీ చేసే (గిగ్ వర్కర్లు) వారికి రూ.5 లక్షల బీమాను అందించనున్నారు.



5) **ఇందిరమ్మ ఇళ్లు**
- తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వనున్నారు. 5 సంవత్సరాల్లో ఈ కార్యక్రమం ద్వారా 22.50 లక్షల ఇళ్లను నిర్మించాలని యోచిస్తుంది. ఇప్పటికే ఇంటి స్థలం ఉన్న వారికి నియోజకవర్గానికి 3000 ఇళ్ల చొప్పున మొదటి సంవత్సరంలో 4.50 లక్షల ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

6) **యువ వికాసం**
- యువత సాధికారతకు సంబంధించిన పథకం. అర్హులైన యువతకు రూ.5 లక్షల విలువ కలిగిన విద్యా భరోసా కార్డులను అందిస్తారు. ఉన్నత విద్య అభ్యసించే వారికి ఎలాంటి ఆర్థిక భారం లేకుండా చేయడం

**తెలంగాణ రాష్ట్ర జీఎస్‌డీపీ**
- 2023-24కు రాష్ట్రంలో ప్రస్తుత ధరల ప్రకారం జీఎస్‌డీపీ విలువ రూ.14,647 లక్షల కోట్లు. గతేడాదితో పోలిస్తే ఈ వృద్ధి రేటు 11.96 శాతం చూపుతుంది.
- 2023-24 రాష్ట్రంలో స్థిర ధరల ప్రకారం జీఎస్‌డీపీ విలువ రూ.7679 లక్షల కోట్లు. గతేడాదితో పోలిస్తే ఈ వృద్ధి రేటు 7.4 శాతంగా నమోదయ్యింది. 2023-24లో భారతదేశ జీడీపీలో తెలంగాణ రాష్ట్ర జీఎస్‌డీపీ వాటా 5 శాతం (ప్రస్తుత ధరల ప్రకారం).
- 2023-24లో ప్రస్తుత ధరల ప్రకారం భారతదేశ తలసరి ఆదాయం రూ.1,83,236 కాగా తెలంగాణ రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3,47,299.

**తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత ధరల వద్ద స్థూల జిల్లా దేశీయ ఉత్పత్తి (2022-23)**

**ఎక్కువగా ఉన్న జిల్లాలు**
1) రంగారెడ్డి- 2,83,419 కోట్లు
2) హైదరాబాద్- 2,28,623 కోట్లు
3) మేడ్చల్- 88,867 కోట్లు

**తక్కువగా ఉన్న జిల్లాలు**
33) ములుగు- 6914 కోట్లు
32) కుమ్రంభీం ఆసిఫాబాద్- 11,136 కోట్లు
31) రాజన్న సిరిసిల్ల- 12,778 కోట్లు

ఇయర్ రౌండప్‌లో ఎకానమీ విభాగం ఇచ్చినవారు
పన్నాల శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

